తెలంగాణ సంక్షేమాన్ని మోడీనే చూసుకుంటారు

03

ముగిసిన తొలి ఘట్టం

- తెలంగాణలో 17 స్థానాల నుంచి 547 మంది నామినేషన్లు
- వరంగల్ స్థానం నుంచి 58 మంది
- మహబూబాబాద్ నుంచి 50 మంది బరిలో
- 26న నామినేషన్ల పరిశీలన
- ఉపసంహరణకు తుది గడువు 29

04

www.aksharadarbar.com
గురువారం 25, ఏప్రిల్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :72 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

వారసులొచ్చారు..

లోకసభ ఎన్నికల బరిలో దిగ్గజాల తనయులు

- ఖమ్మం నుంచి రామసహాయం రఘురాంరెడ్డి
- గడ్డం వంశీ కృష్ణ పెద్దపల్లి బరిలో
- కరీంనగర్ స్థానానికి వెలిచాల రాజేందర్ రావు
- కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ నుంచి
- నాగర్ కర్నూల్ నుంచి భరత్ ప్రసాద్
- కడియం కావ్య వరంగల్ నుంచి రంగంలో
- అదృష్టం పరీక్షించుకుంటున్నరాజకీయ కుటుంబ సభ్యులు
- వీరిలో ఎవరెవరు పార్లమెంట్‌లో అడుగుపెడతారనే అంశంపై ఆసక్తికర చర్చ



లోకసభ ఎన్నికలను పురస్కరించుకొని రాజకీయ వారసులు రంగంలోకి దిగారు. ప్రధాన రాజకీయ పార్టీలు కొత్త తరం నేతలకు టికెట్లు సైతం కేటాయించింది. ఆయా నియోజకవర్గాల్లో కొత్త రక్తం నేతలు ఇప్పటికే నామినేషన్లు వేసి ప్రచారంలో మునిగారు. ఈ ఎన్నికల్లో రాజకీయ వారసులు తళుక్కుమంటున్నారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేని వారసులు.. రాజకీయ ప్రత్యర్థులను ఎలా ఢీ కొంటారన్నదే ఉత్కంఠకు గురిచేస్తోంది. గత ఏడాది నవంబర్ 30న జరిగిన ఆసెంబ్లీ ఎన్నికల్లో కొందరు వారసులు టికెట్లు దక్కించుకున్న విషయం తెలిసిందే. తాజాగా లోకసభ ఎన్నికల్లో మరికొందరు బరిలో నిలిచి సత్తా చాటేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వారి వారి భవితవ్యాన్ని పరీక్షించుకుంటున్నారు. హోరా హోరీగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో వారసులకు అదృష్టం వరిస్తుందో లేదో ఎన్నికల ఫలితాలు వెలువడేదాక వేచి ఉండాల్సిందే. ఈ ఎన్నికల్లో కాకా మనవడు గడ్డం వంశీ కృష్ణ పెద్దపల్లిలో, రామసహాయం తనయుడు రఘురాం రెడ్డి ఖమ్మంలో, కడియం శ్రీహరి కుమార్తె కావ్య వరంగల్ లో, జానారెడ్డి కొడుకు రఘువీర్ రెడ్డి నల్గొండలో, నాగర్ కర్నూల్ లో సిట్టింగ్ ఎంపీ పీ. రాములు తనయుడు భరత్ ప్రసాద్, కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే జగపతి రావు తనయుడు వెలిచాల రాజేందర్ రావు సత్తా చాటేందుకు కష్టపడుతున్నారు. భరత్ ప్రసాద్ బీజేపీ నుంచి బరిలో ఉండగా మిగితా వారంతా కాంగ్రెస్ పార్టీ నుంచి అదృష్టం పరీక్షించుకుంటున్నారు.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

02

రామసహాయంతో సారయ్య భేటీ

సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే రామసహాయం సురేందర్ రెడ్డితో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సమావేశమయ్యారు. లోకసభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ సారయ్య కాంగ్రెస్ కురవృద్ధుడితో భేటీ అవ్వడం నగరంలో చర్చనీయాంశమైంది. సురేందర్ రెడ్డి తన గురువుగా సారయ్య తరుచు తన సన్నిహితుల వద్ద చెప్పుకుంటున్నారు. అతనితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటుంటారు. ఈ నేపథ్యంలో సారయ్య సురేందర్ రెడ్డిని కలవడం బీఆర్ఎస్ శ్రేణులను కలవరపెడుతున్నది. పార్టీ మారుతారా అని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. - అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

కాంగ్రెస్‌లోకి మేయర్ సుధారాణి

- స్వాగతం పలికిన హస్తం పార్టీ నేతలు
- బీఆర్ఎస్ నుంచి కొనసాగుతున్న వలసలు

04

మే 27న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్డ్ ను ఎన్నికల అధికారులు గురువారం ప్రకటించారు. ఎమ్మెల్యేగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. మే 2న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అదే నెల 9వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ, 10న పరిశీలన, 13లోగా నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. 27 ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. జూన్ 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- లోకసభ బరిలో దిగ్గజాల తనయులు
- ఖమ్మం నుంచి రామసహాయం రఘురాం రెడ్డి
- గడ్డం వంశీ కృష్ణ పెద్దపల్లి బరిలో..
- కరీంనగర్ స్థానానికి వెలిచాల రాజేందర్ రావు
- కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ నుంచి
- నాగర్ కర్నూల్ నుంచి భరత్ ప్రసాద్
- కడియం కావ్య వరంగల్ నుంచి రంగంలో
- అదృష్టం పరీక్షించుకుంటున్న రాజకీయ కుటుంబసభ్యులు
- ఎవరెవరు పార్లమెంటులో అడుగు పెడతారనే అంశంపై ఆసక్తికర చర్చ

వారసులొచ్చారు..

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి :

లోకసభ ఎన్నికలను పురస్కరించుకొని రాజకీయ వారసులు రంగంలోకి దిగారు. ప్రధాన రాజకీయ పార్టీలు కొత్త తరం నేతలకు టికెట్లు కేటాయించింది. ఆయా నియో జకవర్గాల్లో కొత్త రక్తం నేతలు ఇప్పటికే నామినేషన్లు వేసి ప్రచారంలో మునిగారు. ఈ ఎన్నికల్లో రాజకీయ వారసులు తళుక్కుమంటున్నారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేని వారసులు.. రాజకీయ ప్రత్యర్థులను ఎలా ఢీకొంటారన్నదే ఉత్కంఠకు గురిచేస్తోంది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు వారసులు టికెట్లు దక్కించుకున్న విషయం తెలిసిందే. తాజాగా లోకసభ ఎన్నికల్లో మరికొందరు బరిలో నిలిచి సత్తా చాటేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. హోరా హోరీగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో వారసులకు అదృష్టం వరిస్తుందో లేదో ఎన్నికల ఫలితాలు వెలువడేదాక వేచి ఉండాల్సిందే. ఈ ఎన్నికల్లో కాకా మనవడు గడ్డం వంశీ కృష్ణ పెద్దపల్లిలో, రామసహాయం తనయుడు రఘురాం రెడ్డి ఖమ్మంలో, కడియం శ్రీహరి కుమార్తె కావ్య వరంగల్ లో, జానారెడ్డి కొడుకు రఘువీర్ రెడ్డి నల్గొండలో, నాగర్ కర్నూల్ లో సిట్టింగ్ ఎంపీ పీ. రాములు తనయుడు భరత్ ప్రసాద్, కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే జగపతి రావు తనయుడు వెలిచాల రాజేందర్ రావు సత్తా చాటేందుకు కష్టపడుతు న్నారు. భరత్ ప్రసాద్ బీజేపీ నుంచి బరిలో ఉండగా మిగితా వారంతా కాంగ్రెస్ పార్టీ నుంచి అదృష్టం పరీక్షించు కుంటున్నారు.

కడియం వారసురాలిగా కావ్య

సీనియర్ నేత కడియం శ్రీహరి వారసురాలిగా ఆయన కుమార్తె కడియం కావ్య అదృష్టం పరీక్షించుకుంటు న్నారు. శ్రీహరి టీడీపీలో మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత గులాబి గూటికి చేరి ఎమ్మెల్సీగా, ఉప ముఖ్య మంత్రిగా పదవులు అలంకరించారు. గత నవంబర్ లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి శ్రీహరి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇదే సమయంలో కూతురును రంగంలోకి దింపాలని ఆలోచించారు. కారు గుర్తు పార్టీ వరంగల్ లోకసభ స్థానానికి కూతురుకు టికెట్ ఇప్పించుకున్నారు. ఆ తర్వాత రాత్రికి రాత్రే జరిగిన పరిణామాల నేపథ్యంలో తండ్రీ కూతురు హస్తం గూటికి చేరారు. పార్టీలో చేరి చేరగానే వరంగల్ లోకసభ టికెట్ కావ్య దక్కించుకున్నారు.

ఫౌండేషన్ ఏర్పాటు చేసి

కడియం ఫౌండేషన్ ఏర్పాటుచేసి వివిధ కార్యక్రమాలు చేపట్టారు. కరోనా సమయంలో క్రౌడ్ ఫండ్ విధానంతో పలువురికి సహాయ సహకారాలు అందించి అందరి దృష్టి ఆకర్షించారు. దక్కన్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్, ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎండీ(ఫాథాలజీ) కావ్య పూర్తిచేశారు. వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్ గా పనిచేశారు. డాక్టర్ విద్యను అభ్యసించిన ఆమె గత కొంత కాలంగా వివిధ ప్రాంతాల ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. తనవంతు సేవా కార్యక్రమాలను చేపట్టారు.

బరిలో కాకా మనవడు

స్వర్గీయ సీనియర్ కాంగ్రెస్ నేత గడ్డం వెంకటస్వామి అలియాస్ కాకా మనవడు వంశీకృష్ణ ఈ ఎన్నికల్లో రంగంలోకి దిగారు. వెంకటస్వామి మరణించాక ఆయన కుమారుడు వివేక్ రాజకీయంగా క్రియాశీల కంగా వ్యవహరించారు. తాత వెంకటస్వామి, తండ్రి వివేక్ ప్రాతినిధ్యం వహించిన పెద్దపల్లి నియోజకవర్గం నుంచి వంశీ కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచారు. యూఎస్ఏ లోని పర్డ్యూ విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్మెంట్ లో వంశీ విద్య నభ్యసించారు. చదువు పూర్తయ్యాక పెన్నార్ ఇండస్ట్రీస్‌లో ఒక సంవత్సరం పాటు ప్రొఫెషనల్‌గా పని చేశారు. 21 సంవత్సరాల వయస్సులో మేనేజ్‌మెంట్ ట్రైనీగా చేరి, ఆ తర్వాత విశాఖ ఇండస్ట్రీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా చేరి కంపెనీ వ్యాపారాన్ని నిరంతరం అభివృద్ధి చేయడంపై దృష్టి సారించారు. గత 15 సంవత్సరాలుగా విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ టర్నోవర్ పెంచి లాభాలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఎలక్ట్రిక్ బైక్ ఆటోమొబైల్ సంస్థను ఏర్పాటు చేసి 500 మందికి పైగా ఉద్యోగాలు కల్పించారు.

సేవా కార్యక్రమాలు

అవసరమైన వారికి కృత్రిమ అవయవాలను అందించారు. కంటి, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి సామాన్యులకు వైద్య సేవలందించారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం చేయడంలో కీలకంగా వ్యవహరించారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో నియమించబడిన అదనపు ఉపా ధ్యాయులకు జీతాలు చెల్లించి వారిని ప్రోత్సహించారు. మహిళలకు తన వంతుగా ఉపాధి కల్పించడానికి కృషిచే శారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి, టైలరింగ్ లో ఉచిత శిక్షణ అందించారు. వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించి వారి చదువుకు ఆటంకం కల గకుండా చూశారు. నిరుపేద విద్యార్థులకు ఉచిత భోజనం అందించారు. అవసరమైన చోట బోర్లు వేయించారు. ట్రాక్టర్లు, లారీల ద్వారా అవసరమైన ప్రాంతాలకు నీటిని సరఫరా చేసి ఆయా ప్రాంతాల ప్రజలను ఆదుకున్నారు.

రంగంలోకి ఆర్ఆర్ఆర్

ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి బరిలో నిలిచారు. రాజకీయ కురువృద్ధుడు, ఎంతో మందికి రాజకీయ నేతలకు గురువైన రామసహాయం సురేందర్ రెడ్డి జయమాల దంపతుల కుమారుడే రఘురాం రెడ్డి. ఆయన హైదరాబాద్ లోని నిజాం కళాశాలలో బీకామ్ చదివారు. అనంతరం పీజీ డిప్లొమా విద్యను అభ్యసించారు. ప్రస్తుతం వ్యాపార రీత్యా హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. రఘురాం రెడ్డికి ఇద్దరు కుమారులు. కాగా వారిలో పెద్ద కుమారుడు వినాయక్ రెడ్డి. వినాయక్ సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పెద్ద కుమార్తె ఆశ్రితను వివాహం చేసుకున్నారు. చిన్న కుమారుడు అర్జున్ రెడ్డి. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమార్తెను వివాహం చేసుకున్నారు.

విరాళాలు ఇవ్వడంలో ముందంజ

రఘురాం రెడ్డి, తాతముత్తాతలు సేవాదృక్పథ కుటుంబానికి చెందిన వారు. మరిపెడ బంగ్లా లో ప్రస్తుత ప్రభుత్వ కార్యాలయాలుగా కొనసాగుతున్న మార్కెట్ యార్డు, పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్టీసీ బస్టాండ్, పీహెచ్ సీలు , ప్రభుత్వ పాఠశాల, కళాశాలలు, టిటిడి కళ్యాణ మండపాలకు దశాబ్దాల కిందటే ఉచితంగా స్థలాలను కేటా యించారు. వరంగల్ లో రెడ్డి ఉమెన్స్ హాస్టల్ ను నిర్మించారు. అనేక ప్రాంతాల్లో ఆలయాలను నిర్మించారు. వారి స్వగ్రామమైన కూసుమంచి మండలం చేగొమ్మలో వారి ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారు. చేగొమ్మ పీహెచ్ సీ, హరిజన కాలనీకి కూడా స్థలాలను అందించింది రఘురాం రెడ్డి కుటుంబమే కావడం విశేషం. రఘురాం రెడ్డి 2011-2013లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీ ఏ) ప్యాటరన్ గా బాధ్యతలు నిర్వ హించారు. ప్రస్తుతం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ వైస్ ఛైర్మన్ గా , హైదరాబాద్ రేస్ క్లబ్ బోర్డు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

కరీంనగర్ నుంచి రాజేందర్ రావు

రాజకీయ అనుభవం ఉన్న నేత వెలిచాల రాజేందర్ రావు. కాంగ్రెస్ పార్టీ నుంచి కరీంనగర్ లోకసభ స్థానం బరిలో నిలిచారు. ఈయనది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచే వచ్చారు. ఆయన తాత కేశవరావు స్వాతంత్ర్య సమరయోధుడు. కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా వ్యవహరించారు. రాజేందర్ రావు తండ్రి జగపతి రావు కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచే శారు. తాత, తండ్రి నుంచి రాజకీయ వారసత్వం అందిపుచ్చుకున్న రాజేందర్ రావు సింగిల్ విండో ఛైర్మన్ గా, కరీంనగర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా వ్యవహరించారు. ఉమ్మడి రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. అనంతరం నూతనంగా ఏర్పడ్డ తెలుగుదేశంలో చేరారు. 2001-2004 కాలంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2004లో చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ గా నిలబడి 30వేల ఓట్లు సాధించారు. ఆ తర్వాత ప్రజారాజ్యం పార్టీ కండువా కప్పుకున్నారు. పోచంపాడు కన్ స్ట్రక్షన్ కంపెనీ ఎండీగా ఉన్న రాజేందర్ రావు గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత తిరిగి హస్తం గూటికి చేరారు.

సత్యనారాయణ స్వామి భక్తులు

కాంగ్రెస్ పార్టీ నల్గొండ లోకసభ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి. ఈయన తండ్రి సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు. రఘు పేరిట రూ.32.04కోట్ల ఆస్తులు ఉన్నట్లు తన అఫిడవిట్ లో పేర్కొన్నారు. ఇందులో ఆయన భార్య లక్ష్మి పేర రూ.24.84కోట్లు ఉన్నట్లు వెల్లడించారు. రఘు వివిధ బ్యాంకుల్లో రూ.17.41కోట్ల అప్పు, ఆయన భార్య పేర రూ.25.29లక్షల అప్పు తీసుకున్నట్లు అఫిడవిట్ లో తెలిపారు. 1985 నుంచి తండ్రి జానారెడ్డి పోటీస్తున్న సెంటిమెంట్ నే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో రఘు సోదరుడు జయవీర్ రెడ్డి పాటించారు. తాజాగా రఘు అదే బాటలో నిలిచారు. నామినేషన్ వేసే ముందు నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

తండ్రి స్థానం నుంచే భరత్ ప్రసాద్

పోతుగంటి రాములు భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు భరత్ ప్రసాద్. నాగర్ కర్నూల్ జిల్లా క ల్వకుర్తి మండలం గుండూరు గ్రామానికి చెందిన భ రత్ నాగర్ కర్నూల్ నుంచి బరిలో నిలిచారు. ఇదే స్థా నం నుంచి తండ్రి రాములు సిట్టింగ్ ఎంపీగా కొనసాగు తున్నారు. తండ్రి వారసుడిగా అదే స్థానం నుంచి బీజేపీ నుంచి బరిలో నిలిచారు. జేఎన్టీయూలో బీటెక్, ఎంబీఏ పూర్తిచేశారు. ఉస్మానియా నుంచి ఎ ల్ఎల్ బీ పట్టా పొందారు. తండ్రి అడుగుజాడల్లో రాజ కీయాల్లోకి వచ్చి 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎ న్నికల్లో టీఆర్ఎస్ నుంచి కల్వకుర్తి జెడ్పీటీసీగా గెలుపొంది, ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2023లో తండ్రితో కలిసి బీజేపీలో చేరారు.

వరంగల్‌లో గెలుపు బీఆర్ఎస్‌దే

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం నడికూడ మండలం రామకృష్ణాపురం, కంఠాత్మకూరు, ధర్మారం, కౌకొండ, సర్వాపూర్, వెంకటేశ్వర్లపల్లి, నార్లాపూర్, చర్లపల్లి, ముస్త్యాలపల్లి, చౌటుపర్తి గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కొత్త డ్రామాలు మొదలు పెట్టిందని, సీఎం రేవంత్ రెడ్డి మోస పూరిత మాటలు, హామీలను ప్రజలు నమ్మొద్దని కోరారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే దొంతి

బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నెక్కొండ : మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో సుమారు 100 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కరెంట్ షాక్ తో యువకుడి మృతి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కరెంట్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన గణపురం మండలం నగరంపల్లిలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన భాషబోయిన రాహుల్ (16) బుధవారం రాత్రి ఇంటి వద్ద కూలర్ స్విచ్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య

అక్షర దర్బార్, మహబూబాబాద్/మెదక్ : బుధవారం వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయిన కొందరు విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు ప్రవళిక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో బలవన్మరణానికి పాల్పడింది. మెదక్ జిల్లా శేరిపల్లిలో ఇంటర్ సెకండియర్ విద్యార్థిని పంబాల రమ్య రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. మంచిర్యాల జిల్లాలో ఫస్టియర్ విద్యార్థిని తేజస్విని ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.

పోలింగ్ శాతం పెంచేలా కృషి చేయాలి

పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : లోకసభ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం లోని గొర్లవీడు, కమలాపురం, అజాం నగర్ పోలింగ్ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంను జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి సంజీవరావు, ఆర్డీవో మంగీలాల్, డీఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అధికారిణి

రమణారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్ గా రమణారెడ్డి

అభినందించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి

అక్షర దర్బార్,నర్సంపేట : నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్ గా మహేశ్వరం సొసైటీ డైరెక్టర్ బొబ్బాల రమణారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి బుధవారం రమణారెడ్డికి పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సన్మానించి, శుభాకంక్షలు తెలిపారు.

కాళేశ్వరం అవకతవకలపై ప్రజాభిప్రాయ సేకరణ

అక్షర దర్బార్, కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై ప్రజాభిప్రాయాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. తమ ఫిర్యాదులు, నివేదనలను సాక్ష్యాధారాలతో నోటరీ ద్వారా అఫిడవిట్ రూపంలో సీల్డ్ కవర్లలో పంపించాలని ఈ మేరకు గురువారం రాష్ట్ర ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ప్రకటన విడుదల చేశారు. అన్ని పనిదినాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల సమయంలో 8వ అంతస్తు, డి బ్లాక్, బిఆర్కే భవనం, సచివాలయం , హైదరాబాద్-500063' వద్ద ఏర్పాటు చేసిన కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాక్స్ లో వేయాలని సూచించారు. 31 మే 2024 లోగా ప్రజలను తమ అఫిడవిట్లను నేరుగా కానీ పోస్ట్ ద్వారా కానీ పైన పేర్కొన్న చిరునామాకు పంపవచ్చని తెలిపారు. తగిన సాక్ష్యాధారాలు లేని, నోటరీ చేయించని అఫిడవిట్లు తిరస్కరించబడతాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిషన్ ను ఏర్పాటు చేసిందని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నిర్మాణ పరమైన లోపాలు, నాణ్యత, నిర్వహణలోపాలను వెలికి తీయడం, వాటికి బాధ్యులను గుర్తించడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులో నిధుల దుర్వినియోగం వంటి తదితర సంబంధిత అంశాలపై ఈ కమిషన్ విచారణ చేపడుతుందని రాహుల్ బొజ్జా ప్రకటనలో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ గురువారం నుంచి కార్యకలాపాలు ప్రారంభించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు అప్పటి ప్రభుత్వ విధాన నిర్ణయం తీసుకోవడం మొదలు డిజైన్, ప్లానింగ్, ఎగ్జిక్యూషన్, మహారాష్ట్రతో కుదిరిన ఒప్పందం, సాయిల్ టెస్ట్, కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకున్న అనుమతులు.. ఇలాంటి అనేక అంశాలపై డాక్యుమెంట్లను ఇరిగేషన్ డిపార్ట్మెంటు కమిషన్ కు అందించనున్నది. తొలుత సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేలా హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కానీ రిటైర్డ్ జడ్జితో విచారణకు సుముఖత వ్యక్తం చేయడంతో జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో ఎంక్వయిరీ కమిషన్ ఏర్పాటైంది. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్‌పై డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికను కమిషన్ స్టడీ చేయనున్నది. ఈ కమిషన్ తన రిపోర్టును జూన్ 30వ తేదీలోగా తమకు అందించాలని ప్రభుత్వం కోరిన నేపథ్యంలో గురువారం నుంచి కార్యకలాపాలు ప్రారంభించింది.

మాట్లాడుతున్న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి

మోడీతోనే తెలంగాణ సంక్షేమం

ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : బీజేపీ అభ్యర్థిని గెలిపించండి తెలంగాణ సంక్షేమాన్ని నరేంద్ర మోడీనే చూసుకుంటారని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పష్టం చేశారు. వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ కు మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 డిగ్రీల ఎండలో విచ్చేసిన అందరిని చూస్తుంటే రమేష్ విజయం ఖాయంగా కనిపిస్తోందన్నారు. మోడీ నాయకత్వంలో భారత దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. మోడీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల పార్టీ అధ్యక్షులు రవికుమార్, రావు పద్మ పాల్గొన్నారు.

విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్న మాడ సంపత్

ఉచిత కరాటే శిక్షణ..

అక్షర దర్బార్, పరకాల : పరకాలలో 33 ఏళ్లుగా ఉచిత కరాటే శిక్షణ ఇస్తున్న క్రియేటివ్ కరాటే డో ఆధ్వర్యంలో మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సీనియర్ కరాటే మాస్టర్ మాడ సంపత్ బుధవారం తెలిపారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ప్రతిరోజూ ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకు శిక్షణ ఉంటుందని, ఆసక్తి గల వారు 9849428929లో సంప్రదించాలని కోరారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

మహబూబాబాద్ లో నామినేషన్ వేస్తున్న మాలోత్ కవిత

వరంగల్ లో నామినేషన్ వేస్తున్న అరూరి రమేష్

ముగిసిన తొలి ఘట్టం

- తెలంగాణలో 17 స్థానాల నుంచి 547 మంది నామినేషన్లు
- వరంగల్ స్థానం నుంచి 58 మంది
- మహబూబాబాద్ నుంచి 50 మంది బరిలో
- 26న నామినేషన్ల పరిశీలన
- ఉపసంహరణకు తుది గడువు 29

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజకవర్గాల నుంచి 547 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. వీరిలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాల నుంచి 108 మంది ఉన్నారు. ఈ నెల 18న నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన విషయం తెలిసిందే. వారం రోజుల పాటు ఆయా పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో దిగిన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ప్రతి నియోజకవర్గం నుంచి ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు. గురువారం వరకు దాఖలైన నామినేషన్లను ఎన్నికల అధికారులు శుక్రవారం పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల 29తో ముగియనుంది. అదే రోజు సాయంత్రం ఎన్నికల అధికారులు బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తారు. దీంతో ఆయా పార్లమెంటు స్థానం నుంచి ఎంతమంది అభ్యర్థులు, ఎవరెవరు పోటీలో ఉన్నారనేది తేలనుంది.

మానుకోట నుంచి 50 మంది

మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుంచి 50 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. వీరిలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ మాలోతు కవిత, బీజేపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ తో పాటు వివిధ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. చివరి రోజు గురువారం మహబూబాబాద్ స్థానం నుంచి తెలంగాణ జాగిర్ పార్టీ అభ్యర్థిగా వాంకుడోత్ రవికుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా గుగులోతు శేఖర్ నాయక్, పోరిక అశోక్, ధరావత్ వెంకన్న నాయక్, మైపాతి అరుణ్ కుమార్, సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా బుర్కా కృష్ణవేణి, బీఎస్పీ అభ్యర్థిగా కోనేటి సుజాత నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత కూడా మరో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ కు అందజేశారు.

వరంగల్ స్థానం నుంచి 58 మంది

వరంగల్ లోక్ సభ స్థానం నుంచి 58 మంది అభ్యర్థులు 89 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ తో పాటు వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల్లో సినీ నటుడు బాబు మోహన్ సహా పలువురు ఉన్నారు. చివరి రోజు గురువారం బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ తమ పార్టీ నేతలతో కలిసి మరో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి ప్రావిణ్యకు అందజేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ తరపున ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు, నేతలు మర్రి యాదవరెడ్డి, కే వాసుదేవరెడ్డి, సుందర్ రాజ్ యాదవ్ మరో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సినీ నటుడు బాబుమోహన్, రూప పోలేపాక, బీఎస్పీ అభ్యర్థిగా పంజా కల్పన, ఎంసిపిఐ(యూ) పార్టీ అభ్యర్థిగా కొత్తపల్లి సావిత్రి రెండో సెట్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పసుల రవి, స్వతంత్ర అభ్యర్థులుగా బర్ల బాబు, మోత్కుపల్లి ప్రభాకర్ నామినేషన్లు దాఖలు చేశారు.

మే 27న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

అక్షర దర్బార్, హైదరాబాద్ : వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్ ను ఎన్నికల అధికారులు గురువారం ప్రకటించారు. ఎమ్మెల్యేగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. మే 2న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అదే నెల 9 వరకు నామినేషన్ల స్వీకరణ, 10న పరిశీలన, 13లోగా నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. 27 ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. జూన్ 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

జేఈఈ ఫలితాల్లో మణిదీప్ కు 13వ ర్యాంక్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నగరానికి చెందిన సాంబారి మణిదీప్ కుమార్ ఆల్ ఇండియా ఓబీసీ కేటగిరీలో 13వ ర్యాంక్, జనరల్ కేటగిరీలో 78వ ర్యాంక్ సాధించారు. జీడబ్ల్యూఎంసీలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా పనిచేస్తున్న సంజయ్ కుమార్ కుమారుడైన మణిదీప్ ను పలువురు అభినందించారు.

సీఎంను కలిసిన రఘురాం రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్: ఖమ్మం స్థానం నుంచి కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న రామసహాయం రఘురాం రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం కాంగ్రెస్ టికెట్ పై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో రామసహాయం రఘురాంరెడ్డికి టికెట్ కేటాయించి ఉత్కంఠకు తెరదించిన విషయం తెలిసిందే. టికెట్ లభించిన క్రమంలో రఘురాం రెడ్డి తన తండ్రి సురేందర్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇదే స్థానం నుంచి టికెట్ ఆశించిన ప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

భూ నిర్వాసితుల ఆందోళన

అక్షర దర్బార్, హనుమకొండ : గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే భూ నిర్వాసితులు గురువారం ధర్నా చేపట్టారు. దామెర మండలం ఊరుగొండ వద్ద 163వ జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. దీంతో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జాం అయింది. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. రహదారికి అడ్డంగా ఎడ్ల బండ్లు పెట్టి రాకపోకలను రైతులు అడ్డుకున్నారు.

భువనగిరిలో కేసీఆర్ రోడ్ షో..

అక్షర దర్బార్, భువనగిరి : భువనగిరి రోడ్డు షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత బస్సు యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. మిర్యాలగూడ నుంచి బస్సులో భువనగిరికి చేరుకున్నారు. మార్గమధ్యలో ఆయా ప్రాంతాల్లో గులాబీ శ్రేణులు బాస్ కు స్వాగతం పలికారు. భువనగిరిలో కేసీఆర్ మాట్లాడుతూ మోసపోరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. లోకసభ ఎన్నికల్లో మళ్లీ మోసం చేసేందుకు వస్తోందని, ప్రజలు నమ్మొద్దని అన్నారు.

గుండు సుధారాణికి కండువా కప్పుతున్న జగ్గారెడ్డి

కాంగ్రెస్ లోకి మేయర్ సుధారాణి

- స్వాగతం పలికిన హస్తం పార్టీ నేతలు
- బీఆర్ఎస్ నుంచి కొనసాగుతున్న వలసలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ నుంచి నేతల్లో ఒక్కొక్కరుగా కారు దిగిపోతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ చెందిన పలువురు ముఖ్య నేతలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇటీవల ఖైరతాబాద్, స్టేషన్ గణపురం, భద్రాచలం ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, చేవెళ్ల, వరంగల్, నాగర్ కర్నూల్, జహీరాబాద్, పెద్దపల్లి ఎంపీలు రంజిత్ రెడ్డి, పసునూరి దయాకర్, రాములు, బీబీ పాటిల్, వెంకటేష్ తో పాటు హైదరాబాద్ నగర మేయర్ విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు సహా రాష్ట్రంలోని పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు కొద్ది రోజుల క్రితం గులాబీ పార్టీని వీడిన విషయం తెలిసిందే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్య, మాజీ ఎంపీ ఏ సీతారాం నాయక్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతోపాటు వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు, కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు బీఆర్ఎస్ ను వీడి వీడారు. పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని బీఆర్ఎస్ నుంచి నేతల వలసలు ఇతర పార్టీల్లోకి కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా వరంగల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి కారు దిగారు. బీఆర్ఎస్ ను వీడి ఆమె కాంగ్రెస్ గూటికి చేరారు. బుధవారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు జగ్గారెడ్డి, కోదండ రెడ్డి సమక్షంలో సుధారాణి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఇప్పటికే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు కారు దిగారు. ఇప్పుడు మేయర్ గుండు సుధారాణి కూడా బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఆమె సోమవారం వరంగల్ నగరంలో జరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పర్యటనకు దూరంగా ఉన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కే రేవంత్ రెడ్డిని గుండు సుధారాణి కలవడంతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధమైనట్లు ప్రచారం జరిగింది. అందరూ ఊహించినట్లుగానే సుధారాణి హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

మేయర్ పై అవిశ్వాసం పెడతాం

మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని కొంత మంది కార్పొరేట్లరు వ్యతిరేకిస్తున్నారు. మేయర్ పై అవిశ్వాసం పెడతామని కొందరు కార్పొరేటర్లు హెచ్చరిస్తున్నారు. ఆమె గురువారం ఉదయం కాంగ్రెస్ కండువా కప్పుకోగానే సాయంత్రం కార్పొరేటర్ గుండేటి నరేందర్ ఆధ్వర్యంలో కొంత మంది సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ మేయర్ గుండు సుధారాణి ఒంటరిగా కాంగ్రెస్ పార్టీ లో చేరారన్నారు. మేయర్ కాంగ్రెస్ పార్టీలోకి రావడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖను కాదని కాంగ్రెస్ పార్టీలో సుధారాణి చేరారన్నారు. ఆమె చెల్లని రూపాయితో సమానమని పేర్కొన్నారు. గుండు రాకతో కాంగ్రెస్ పార్టీ కలుషితం అవుతుందన్నారు. అహంకారపురితంగా వ్యవహరించే సుధారాణిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కావటి కవిత, చింతాకుల అనిల్, పోశాల పద్మ, ఫుర్ఖాన్, సురేష్ జోషి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.